పగిలిన రమ్ బాటిల్ !

టెంపోరావ్

సినిమా ముగిసింది. ఆనందరావు, అతడి భార్య రేవతి రోడ్డమ్మట నడుస్తున్నారు. నడిచి వెళ్తే అరగంటలో వాళ్ళు యింటికి చేరుకోగలరు !

ఆనంద్ సిగరెట్ వెలిగించాడు. పొగపీల్చి, వదుల్తూ ఆమె ప్రక్కనే నడుస్తున్నాడు. నిర్మానుష్యంగా వున్న రోడ్డమ్మట వాళ్ళు వెళ్తున్నారు.

"ఈ రోడ్డుమీద ఎవ్వరూ లేరు !" అందామె గాభరాగా.

'నేను నీ ప్రక్క నున్నానుగా !' అన్నాడతను నవ్వుతూ.

ఆమె జవాబివ్వలేదు. అతడి చెయ్యిని పట్టుకుంది. అతడు రోడ్డుమీద ఆగి ఆమె పెదిమలను ముద్దెట్టుకున్నాడు.

'ఎవరేనా చూస్తారు !' అందామె.

'ఎవ్వరూ లేరుగా ?' అన్నాడు ఆనందరావు నవ్వుతూ మరి కొంచెం దూరం వాళ్ళు నడిచారు. రోడ్డు యిరు వైపులా విశాలమైన కాంపౌండు వున్న యిళ్ళున్నాయి. టైమ్ ఒంటిగంట దాటింది. ఇళ్ళలోని వాళ్ళు సుఖంగా నిద్రపోతున్నారు.

ఎవరో ఎదురుగా వస్తున్నారు !

ఆమె గాభరాగా భర్తవైపు చూసింది.

అతను చీకటి పిశాచంలా వాళ్ళ కెదురుగా నిలబడ్డాడు. చీకటిలో అతడి రూపం స్పష్టంగా కనపడ్డంలేదు.

"మిష్టర్, ఎవరు నువ్వు ? ఏం కావాలి ?" అడిగాడు ఆనందరావు.

అతడు జవాబివ్వలేదు. చేతిలో వున్న యినపకడ్డీతో చటుక్కున ఆనందరావు తలపైన కొట్టాడు. ఆనందరావు అరుస్తూ క్రిందపడ్డాడు. బలమైన చేతులు దేవతిని చుట్టేశాయి.

ఆమె అర్చింది. అతనామెను వదల్లేదు. రోడ్డువారగా ఆమె నేల మీద పడింది. అతడామె మీద వాలాడు. ఆమె పెదిమలను ముద్దెట్టుకున్నాడు.

"యూ రోగ్ !" అర్చిందామె.

అతడామె చంపమీద గట్టిగా కొట్టాడు.

"నన్ను ఎదిరిస్తే నువ్వు చస్తావు !" అన్నాడతను.

రోడ్డు వారన అతడామెను బలాత్కరించాడు. ఆమె ఏమీ చెయ్యలేక నోరు మూసుకుంది. తన కామతృష్ణను తీర్చుకున్నాక అతడామెను వదిలి, వెళ్ళిపోయాడు. ఆమె లేచి కూర్చుంది. తన భర్తవైపు చూసింది. అతడిని తట్టి లేపింది. అతడు మూలుగుతూ లేచాడు.

చీకటిలో తన భర్త ఏ స్థితిలో వున్నాడో ఆమె తెల్సుకోలేకపోయింది.

అతడు లేచి కూర్చున్నాడు. ఆమె చెయ్యి పట్టుకున్నాడు

'నీకే ప్రమాదం రాలేదుగా?' అడిగాడతను.

తనకొచ్చిన ప్రమాదాన్ని గురించి చెప్తే అతడు నొచ్చుకొంటాడు. బాధపడ్తాడు. అతడికదంతా చెప్పలాభం లేదు.

'నేను బాగానే వున్నాను.' అందామె.

ఇద్దరూ లేచి నిలబడ్డారు. మెల్లిగా యింటికి నడిచారు. లైట్ కాంతిలో ఆమె అతడి తలవైపు చూసింది. తలమీద పెద్దబొప్పి కట్టింది. రక్తం జుత్తుమీద ఎండిపోయింది.

'ఆ దుర్మార్గుడు ఏమయ్యాడు?'

'మీరు స్పృహతప్పి కింద పడ్డాక అతడు నన్ను పట్టుకున్నాడు. అతడి చెవిని కొరికాను, ఒంటి మీద గోళ్ళతో గోకాను. వాడు భయపడి పారిపోయాడు,' అందామె.

'వాడొక స్ట్రీట్ లోఫర్! దొంగై వుంటాడు,' అన్నాడతను.

'నా గొలుసు లాగడానికి ప్రయత్నించాడు,'అందామె.

"అప్పుడు ఏం చేశావు?"

'వాడిని గోళ్ళతో గుచ్చి గీకాను. భయపడి పలాయనం చిత్తగించాడు,' అందామె.

'రేవతీ, బాగా చేశావు! ఆ దుర్మార్గుడికి తగు విధంగా బుద్ధి చెప్పావు,' అన్నాడతను.

2

ఇరవై యిడ్లీలు తిని వేడి కాఫీ తాగి ఇండియా కింగ్స్ సిగరెట్ వెలిగించాను.

‹ ఎవరో మీ కోసం వచ్చారు," అంది పార్వతి.

హాల్లో కొచ్చిన స్త్రీ వైపు నవ్వుతూ చూశాను. ఆమె ముఖంలో నవ్వు లేదు. ఆమెను సోఫాలో కూర్చో మన్నాను

‹‹పరశురామ్ గారూ, మీ సహాయం నాకు కావాలి,'' అందామె.

సిగరెట్ పొగ వదుల్తు ఆమె వంక చూశాను.

ఆమె వయస్సు 22 దాటి వుండదు. చాలా అందంగా వుంది. ఆమె శరీరం పచ్చగా మెరుస్తోంది-కోల ముఖం-తీర్చిదిద్దిన ముక్కు. బొడ్డు కిందకు చీరను కట్టుకుంది. కాళ్ళకున్న జోళ్లు ఎర్రగా మెరుస్తున్నాయి.

‹‹ఏ విషయంలో?'' అన్నాను.

రాత్రి జరిగినదంతా ఆమె వివరంగా చిత్రించింది. తన పేరు రేవతని చెప్పి అడ్రసు యిచ్చింది.

‹‹వాడొక చీకటి పిశాచం, సార్. నాకు జరిగినది మరెవ్వరికీ జరగకూడదని నా ఆశ,' అందామె.

‹అతడెలా వున్నాడు?'

‹చీకట్లో అతడి రూపం నాకు కనబడలేదు. అతడు చాలా బలవంతుడని నేను చెప్పగలను. ఒక చేత్తో నా నోరును నొక్కి అతడు నన్ను అనుభవించాడు, ఎంత ప్రయత్నించినా నేను అతడిని ఆపలేకపోయాను'· అందామె.

"ఇదంతా మీ భర్తకు తెలుసా?"

"ప్లీజ్, ఇది నా భర్తకు తెలియదు. ఏదీ కాలేదని నేను నా భర్తతో చెప్పాను. ఏదేనా జరిగిందని తెలిస్తే ఆయన బాధపడ్తారు. అటువంటి దుర్మార్గుడు పట్నంలో తిరగడం అందరికీ ప్రమాదకరం. అతడిని మీరు తొందరగా పట్టుకోవాలి," అందామె.

"ప్రయత్నిస్తాను," అన్నాను ధీమాగా.

క్షణ కాలం గదిలో నిశ్శబ్దంగా వుంది.

"మీరు పోలీస్ రిపోర్టు యిచ్చారా?" అడిగాను.

"ఇవ్వలేదు. ఎలాయిస్తాను? ఇస్తే నిజం చెప్పాలి అది చెప్పడం నాకిష్టం లేదు. అందుకే మీ దగ్గిర కొచ్చాను."

"నేనుదర్యాప్తు చేస్తాను," అని ఆమెను పంపించేశాను.

3

టైమ్ చూశాను. పదిదాటింది. ఇన్‌స్పెక్టర్ నాయర్‌కి ఫోన్‌చేశాను.

"ఇన్‌స్పెక్టర్ నాయర్," అంది అటువైపు కంఠం.

"నాయర్ ఖాయ్, పరశురామ్ స్పీకింగ్! ఎవడో రేపిస్టు పట్నంలో తిరుగుతున్నాడట. అతడిని గురించి ఏమైనా రిపోర్టులు వచ్చాయా?"

"బ్రదర్, మూడు రోజుల క్రితం సుశీల తండ్రి గంగరాజు ఒక రిపోర్టు యిచ్చాడు. అతడు కూతుర్తో, రాత్రి పన్నెండు తర్వాత యింటికి వెళ్తున్నాడట. ఎవడో వ్యక్తి అతడిని తల మీద కొట్టి ఆమెనుబలాత్కరించాడట. ఆమెకు ఇంకా పెళ్ళి కాలేదు."

'వాళ్ళ అడ్రెస్ చెప్పగలవా?'

ఇన్‌స్పెక్టర్ నాయర్ అడ్రెస్ యిచ్చాడు. దాన్ని నా డైరీలో రాసుకున్నాను.

'బ్రదర్, నావద్దగర కెవరేనా వచ్చారా?'

'నాయర్ భాయ్, అమాయకులైన యువతులను బలాత్కరించే యీ రేపిస్టును నంమ పట్టుకోవాలి,' అన్నాను.

నువ్వు రంగంలోకి దిగితే పట్టుకోగలవు!'

'నాయర్ భాయ్. అతడి కోసం యివాళనుంచి అన్వేషిస్తాను. వుయ్ మస్ట్ కాచ్ హిమ్!' అన్నాను.

'గుడ్ లక్ టు యు.' అన్నాడు నాయర్.

రిసీవర్ని పెట్టేశాను. మేడ మెట్లు దిగి క్రిందకి వెళ్ళాను. షెడ్‌లో వున్న డాడ్జి కారులో కూర్చొని, దాన్ని బయటికి పోనిచ్చాను.

మేడ్లీ రోడ్డు మీదున్న నంబర్ 12 యింటి ముందు కారాపి దిగాను. డాబా యిల్లు. లోపలకు వెళ్ళి ముందు గుమ్మం తలుపును తట్టాను. తలుపు తెరవబడింది. తలుపు తెరిచిన వ్యక్తి నా వంక ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఐయామ్ డిటెక్టివ్ పరశురామ్," అన్నాను.

అతడు తృళ్ళిపడి నన్ను సోఫాలో కూర్చోమన్నాడు. సోఫాలో కూర్చొని సిగరెట్ పీలుస్తూ అతడి వంక చూసాను.

'నా పేరు గంగరాజు,' అన్నాడతను.

'మీరు పోలీస్ రిపోర్టు యిచ్చారట!' అన్నాను.

'అవును, సార్.'

'ఆ రాత్రి ఏం జరిగిందో చెప్పండి!'

'పన్నెండు దాటింది. నేనూ, అమ్మాయీ చుట్టాల యింటికి వెళ్ళి తిరిగి వస్తున్నాం. ఎదురుగా వచ్చి అతడు మాకు అడ్డుగా నిలబడ్డాడు. తప్పుకోమని నేను అర్చాను. అతడు నా తలమీద కొట్టాడు. నేను కింద పడ్డాను. లేవ లేకపోయాను.

నేను మేలుకునేసరికి అమ్మాయి సుశీల వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఆమెను లేపి డాక్టరుకు చూపించి తర్వాత పోలీసు రిపోర్టు యిచ్చాను.'

'పోలీసులు ఏదేనా చెయ్యగలిగారా?'

'ఇదంతా జరిగి పది రోజులు దాటింది. కాని పోలీసులు ఏమీ చెయ్యలేదు.'

"ఇదంతా ఎక్కడ జరిగింది?"

"అన్నానగర్ ప్రాంతంలో. రాత్రిళ్ళు అక్కడ జన సంచారం ఎక్కువగా వుండదు."

" మీ సుశీల చదువుకొంటోందా?"

"బి. ఏ. చదువుతోంది. ఈ సంఘటన జరిగాక మానసికంగా ఆమె బాగా దెబ్బ తింది. ఈ సంఘటన జరిగాక మానసికంగా ఆమె బాగా దెబ్బ తింది. నేనూ, నా భార్యా ఆమెకు ధైర్యాన్నిచ్చాం. మొన్నటి నుంచి కాలేజికి వెళ్తోంది."

సోఫాలోంచి లేచి కారు దగ్గరకు నడిచాను. అతడు నా కూడా వచ్చాడు.

'పరశురామ్‌గారూ, ఆ పిశాచాన్ని మీరు పట్టుకోవాలి. పోలీసుల మీద నాకు నమ్మకం లేదు!'

'ఆ ప్రయత్నంలోనే వున్నాను,' అని కారును పోనిచ్చాను.

4

రాత్రి పది దాటింది. బిలాల్ హోటల్ క్యాబిన్‌లో అతడు కూర్చున్నాడు. సర్వర్ లోపలకు వచ్చి అతడిని చూసి వులిక్కిపడ్డాడు.

ఆరడుగుల మనిషి! గున్న ఏనుగులా వున్నాడు. చింపిరి జుత్తు, పెద్ద మీసాలు, గెడ్డం. కళ్లు ఎర్రగా వున్నాయి. పైజమా, జుబ్బాలో వున్నాడతను. టేబుల్ మీద నల్లటి ప్లాస్టిక్ బాగ్ వుంది.

ప్లాస్టిక్ బాగ్‌లోంచి రమ్‌బాటిల్ తీసి అతడు తాగుతున్నాడు.

'ఇక్కడ తాగకూడదు సార్!' అన్నాడు సర్వర్.

అతడు కోపంగా సర్వర్ వంక చూశాడు.

ఆ చూపుకు సర్వర్ తృళ్ళిపడ్డాడు.

'నోరు మూసుకో!' అర్చాడతను.

సర్వర్ మౌనం వహించాడు.

'అర ప్లేట్ చికెన్ బిర్యానీ పట్రా! చికెన్ కుర్మా, చపాతీ పట్రా!' అన్నాడతను.

సెర్వర్ బయటికెళ్ళాడు. అతడు అడిగిన పదార్థాలు తెచ్చి ప్లేట్లను టేబుల్‌మీద పెట్టాడు. గ్లాసులో చల్లటి నీళ్ళు వుంచాడు.

"మీరిక్కడ తాగుతున్నట్లు తెలిస్తే నా వుద్యోగం పోతుంది, సార్," అన్నాడు సెర్వర్.

"నువ్వు వాగితేగాని ఎలా తెలుస్తుంది? నీ నోరుకు తాళంవేసి నీ పని చూసుకో. నువ్వేదేనా వాగితే నీ పీక పిసికేస్తాను," అన్నాడతను.

ఆ మాటలు విని సెర్వర్ లోలోపల భయపడ్డాడు.

"నేను వాగను సార్!" అన్నాడతను భయంగా.

"అలా కోపకురా. నే వెళ్ళేటపుడు నీకు మంచి టిప్ ఇస్తాలే," అన్నాడతను.

సెర్వర్ వెళ్ళిపోయాడు. అతడు ఆకలితో తిన సాగాడు. తింటూ మధ్యలో రమ్ సేవిస్తున్నాడు. నీళ్ళు కలుపుకోకుండా రమ్‌ను తాగేస్తున్నాడు!

టేబుల్ మీదున్న ప్లేట్లు ఖాళీ అయినాయి. కొన్ని ఎముకలు మాత్రం టేబుల్‌మీద పడున్నాయి.

సెర్వర్ మళ్ళీ గదిలో కొచ్చాడు. ఖాళీ ప్లేట్లవంక చూశాడు.

"బిల్లు యివ్వనా?" అడిగాడు సెర్వర్.

"మరో అరప్లేటు బిరియానీ!" అన్నాడతను.

కాస్సేపట్లో బిర్యానీ ప్లేటును సెర్వర్ టేబుల్ మీద పెట్టాడు.

అతడు మరికొంత రమ్ తాగి తింటూ కూర్చున్నాడు. అతను తిండి పూర్తిచేసే సరికి పదకొండు దాటింది. రమ్ బాటిల్ ఖాళీ అయింది.

సెర్వర్ కాబిన్‌లోకి వచ్చాడు. అతడు బిల్‌వైపు చూశాడు. వెంటనే బిల్లు చెల్లించాడు.

'ఒక రూపాయి నీకు' అన్నాడతను.

వినయంగా సెర్వర్ అతడికి థాంక్సు చెప్పాడు.

అతడు హోటల్లోంచి బయటకు నడిచాడు. రోడ్డమ్మట మెల్లిగా నడవసాగాడు.

గతంలోంచి ఏవేవో దృశ్యాలు అతనికి కనిపిస్తున్నాయి!....

తన తలి దండ్రులు మరణించారు. దిక్కులేని స్థితిలో అతడు మావయ్య యింటికి చేరుకున్నాడు. అతడితో తన అక్కయ్యకూడా వుంది. మావయ్య యింటికి వెళ్ళేసరికి అతని వయసు పది సంవత్సరాలు. అక్కయ్య వయస్సు పదమూడు. ఆమె అప్పుడే పెద్ద మనిషి అయింది.

మావయ్య గురుమూర్తి వయస్సు నలభై దాటింది. అతడికి నలుగురు పిల్లలు.

అక్కయ్య అంటే అతనికెంతో ప్రేమ. తనకు తల్లిలేదు. అక్కయ్య తనకు తల్లిగా వుండేది.

ఒకనాటి రాత్రి అక్కయ్య అతడు పడుకున్న గదిలోకి వచ్చి పరుపుమీద పక్కనే వాలిపోయి ఏడుస్తోంది।

అతడు మేలుకున్నాడు. ఏడుస్తున్న ఆమెవంక చూశాడు.

"ఎందుకు ఏడుస్తున్నావు?" అడిగాడతను.

ఆమె తన పావడావంక చూపించింది. అతడామె పావడావైపు చూశాడు. రక్తం మరకలు।

"ఏమైంది? ఎక్కడేనా పడ్డావా?" అడిగాడతను.

"మావయ్య నన్ను చెరిచాడు." అందామె.

అతడికి అర్థంకాలేదు. మావయ్య ఏం చేశాడు?

ఆమె వివరంగా చెప్పలేదు. ఆమె చెప్పినా అతడికి అర్థమయ్యేది కాదు:

కాసేపట్లో అతడికి నిద్రపట్టేసింది.

నిద్రపోతున్న తమ్ముడిని ఆమె పక్కనే పడుకోబెట్టుకొని, అతడి మీద చెయ్యి వేసింది....

అతడు రోడ్డమ్మట నడుస్తూ సిగరెట్ వెలిగించాడు. పొగవదుల్తూ పైకి చూశాడు.

ఆకాశంలో అర్ధ చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. నక్షత్రాలు మెరుస్తున్నాయి. తిరిగి మెల్లిగా రోడ్డమ్మట నడవసాగాడు.

5

రాత్రి పన్నెండు దాటింది. కేవలరామ్ తన భార్యతో రోడ్డమ్మట నడుస్తున్నాడు. లేట్ షో సినిమా చూసి వాళ్ళు వస్తున్నారు.

అతడి భార్య నిరుపమ చాలా పుష్టారైన యువతి. ఆమె వయస్సు పదహారు దాటింది. పచ్చగా పొడుగ్గా వుంటుందామె. ఎర్రటి పెదిమలు, పొడుగాటి జడ.

ఆమె చాలాచమత్కారంగా మాట్లాడుతుంది. 'ఎవడో రేపిస్టు పట్నంలో తిరుగుతున్నాడని అన్ని పత్రికల్లోనూ ముద్రించారు. ఈ సమయంలో మనం యిలా తిరగడం ప్రమాదకరం !' అందామె.

'ఆ రేపిస్టును రానీ! వాడికి బుద్ధి చెప్తాను.' అన్నాడు కేవల్‌రామ్. కరాటేలో అనుభవం వున్న వ్యక్తి.

'అతడిని చంపేస్తారా ?' అందామె.

'చంపినంత పని చేస్తాను,' అన్నాడతను.

రోడ్డులైట్లు పగిలి పోవడం వలన వెలగడం లేదు. ఆమె పక్కనే అతడు నడుస్తున్నాడు. ఎవరో ఎదురుగా వస్తున్నారు.

ఆమె ఆగి అతడిని పట్టుకుంది.

'నిరుపమా, భయపడకు ! నేనున్నాగా !' అన్నాడు.

ఎదుటి వ్యక్తి దగ్గరగా వచ్చాడు. అతడి చేతిలోని ఆయుధం పైకి లేచింది. కేవల్‌రామ్ అతడిని కాల్తో తన్నాడు. వెనక్కి పడబోయి అతడు ఆపుకొన్నాడు.

"రాస్కేల్, నన్ను ఎదిరిస్తావా?" అర్చాడతను.

రెప్ప పాటులో అతడు కేవల్‌రామ్ మీదకు దూకాడు. కేవల్‌రామ్ దంపమీద కొట్టాడు. అతడు కిందపడ్డాడు. కాని వెంటనే లేచాడు. ఆ వ్యక్తివంక చూశాడు కేవల్‌రామ్. పిశాచంలా వున్నాడతను.

ఇద్దరూ పది నిముషాలపాటు ఘోరంగా పోట్లాడారు. ఆమె పరుగెత్తుకెళ్ళి ప్రహరీ గోడ ప్రక్కనే నక్కి దాక్కుంది. అక్కడ కొంచెం చీకటిగావుంది.

రోడ్డుమీద రెండు ఆకారాలు ఆమెకు కనిపిస్తున్నాయి. ఒక ఆకారం లేచినుంచుంది. తన భర్త ఏమయ్యాడు? నిలబడిన వ్యక్తి తన భర్త కాదని ఆమె పోల్చగలిగింది.

కాస్సేపట్లో రోడ్డుమీది ఆకారం తనవైపు రావడం గమనించి ఆమె పరుగెత్త సాగింది. ఆమె గట్టిగా అరుస్తూ పరుగెత్తింది.

రోడ్డు ఇరువైపులా ధనవంతులు నివశించే పెద్ద మేడలున్నాయి. కొంతమంది రోడ్డుమీదకు పరుగెత్తుకొచ్చారు, ఆమె అరుపులు విని.

"ఎవరో స్త్రీ వచ్చింది? ఆమె ఎక్కడుందో?" అన్నాడొకవ్యక్తి.

ఆమె కోసం అందరూ వెతికారు. ఆమె రోడ్డువారన ప్రహరీగోడ పక్కన పడుంది. ఆమె తలమీద బొప్పికట్టింది కాస్సేపట్లో ఆమె మేలుకొంది. వెక్కి

వెక్కి ఏడ్వసాగింది.

మెల్లిగా ఆమె తన భర్త పడున్న చోటకు వెళ్ళింది. రక్తం ముడుగులో పడున్న అతడిని చూసి ఆమె భయంతో అర్చిచి. అతడిమీద పడిపోయింది.

"ఏమైందమ్మా?" అడిగాడు కర్నల్ శాస్త్రి.

కర్నల్ శాస్త్రి రిటైరయ్యాడు. ఒకప్పుడు అతడు ఆర్మీలో పనిచేశాడు. పెద్ద మేడలో అతడు నివశిస్తున్నాడు.

"ఆ దుర్మార్గుడు దొరికాడా?" ప్రశ్నించిందామె.

"లేదు. అతడు పారిపోయాడు," అన్నాడు శాస్త్రి.

కర్నల్ శాస్త్రి వేగంగా తన యింట్లోకి వెళ్ళాడు.

పోలీసు రిపోర్టు యిచ్చాడు.

"కర్నల్. మేం వస్తున్నాం. అంతవరకూ మీరు అక్కడే వుండండి." అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

"అలాగే," అన్నాడు కర్నల్ శాస్త్రి.

6

ఇన్‌స్పెక్టర్ నాయర్ జీప్ వెనకనే డాక్టర్ కారాపి కిందకు దిగాను. నాయర్ నా దగ్గరకు వేగంగా వచ్చాడు.

రోడ్డుమీద అనేక మంది వున్నారు. అక్కడక్కడ కానిస్టేబుల్సు కనిపిస్తున్నారు.

'బ్రదర్, యీ సారి హత్యలోకి దిగాడు మనం వెతుకుతున్న రేపిస్ట్!' అన్నాడు నాయర్.

ముందుకు వెళ్ళి అతడిని టార్చి కాంతిలో పరీక్షిం

చాను. పాంటు, స్లాక్‌లో వున్నాడతను. కాళ్ళకు ఖరీదైన బూట్లు. అతని పక్కనున్న ఆమెపైపు చూశాను. ఆమె వయస్సు యిరవై నాలుగుంటుంది. చాలా అందంగా వుంది.

మళ్ళా పడున్న అతడి వంక చూశాను. బట్టల మీద రక్తం మరకలు. అతడి తల పగిలింది.

ఆమె కేసి జాలిగా చూశాను.

'ఏమైంది? అడిగాను.

ఆమె జరిగిన దంతా చెప్పింది.

'నేను అరవడం మూలంగా అతడు బాగా భయపడి వుంటాడు. నా తల మీద కొట్టి అతడు పారిపోయాడు," అందామె.

'అతడిని నువ్వు బాగా చూశావా?'

'చూశాను సార్. పొడుగ్గా బలంగా వున్నాడు. పైజామా, జుబ్బా ధరించాడు. చేతిలో వల్లటి బాగ్ వుంది, గడ్డం, చింపిరి జుత్తు. దూరంలో వున్న అతడిని చూడ గానే నా కెందుకో భయమేసింది. నా భర్తతో చెప్పాను. ఆయన కరాటే నేర్చుకుంటున్నాడు, భయపడొద్దని అన్నా రాయన,' అందామె.

పోలీస్ డాక్టర్ సుధాకర్ వచ్చి శవాన్ని పరీక్షించ సాగాడు. ఇన్‌స్పెక్టర్ నాయర్‌తో నేను దూరంగా వెళ్ళాను. సిగరెట్ వెలిగించాను. చల్లగాలి వీస్తోంది.

'బ్రదర్, ఏమంటావు?' అడిగాడు నాయర్.

'మనం వెతికే రేపిస్టు అతడే। సందేహం లేదు. ఆమె భర్త అతడిని ఎదిరించాడు. ఆ పరిస్థితుల్లో హత్య జరిగింది. ఆమె అరవడం మూలంగా అనేకమంది యిళ్ళ

లోంచి బయటకు వచ్చారు. ఆమెను బలాత్కరించే అవకాశం అతడికి చిక్కలేదు. ఆమె తలమీద కొట్టి అతడు పారిపోయాడు,' అన్నాను.

'బ్రదర్, అతడిని మనం తొందరగా పట్టుకోవాలి ఈ హత్యను గురించి పేపర్లలో విశేషంగా ప్రచారం జరుగుతుంది. ప్రజలు పోలీసులను తిడ్తారు!' అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

'నాయర్ భాయ్, యీ ప్రదేశాన్ని పూర్తిగా గాలించండి అతడు ఎక్కడేనా ఏదేనా వదిలేశాడేమో కనుక్కోండి' అన్నాను.

'వెతకమంటావా,' అన్నాడు యిన్‌స్పెక్టర్.

డాక్టర్ సుధాకర్ మా దగ్గర కొచ్చాడు.

'పన్నెండున్నర ప్రాంతంలో అతడు మరణించాడు. తల పగలడం మూలంగా మరణం సంభవించింది. యినప కడ్డీతో తలమీద బలంగా చాలా సార్లు కొట్టి వుండాలి,' అన్నాడతను.

మరి కొన్ని వివరాలు నేను తెల్సుకున్నాను. అతడి పేరు కేవలరామ్. ఒక యింజనీరింగ్ కంపెనీలో అతడు పని చేస్తున్నాడు. పెళ్ళయి మూడేళ్ళయింది. అతడికి పిల్లలు లేరు!

ఇన్‌స్పెకర్ నాయర్ నా దగ్గర కొచ్చాడు.

'బ్రదర్, యిలారా!' అన్నాడతను.

అతడితో వెళ్ళాను. రోడ్డు వారగా సగాన్ని పగిలిన రమ్ బాటిల్ వైపు టార్చి కాంతిలో చూశాను.

"అతడు డ్రంకర్డ్ అయి వుండాలి!" అన్నాడు నాయర్.

"దానిమీద వేలి ముద్రలు వున్నాయేమో చూడండి," అన్నాను.

ఫింగర్ ప్రింట్ ఎక్స్పర్ట్ సుగేశన్ వచ్చాడు. తన పరీక్షలు ముగించి కొన్ని నిమిషాల తర్వాత అతడు నా దగ్గరకు వచ్చాడు.

"పరశురామ్‌గారూ, ఆ బుడ్డీ మీద వేలి ముద్రలు వున్నాయి," అన్నాడతను.

"ఈ బాటిల్ అతడు పడేసిందో, కాదో!" అన్నాను.

"అతడే పడేశాడని మనం అనుకోవాలి," అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

'ఆల్ రైట్. వేలి ముద్రలను బట్టి అతడెవరో కనుక్కోడానికి ప్రయత్నించండి. ఇంతకు ముందు నేరాలు చేసి అతడు జైలుకి వెళ్ళి వుండొచ్చు!'

"అది చేయిస్తాను," అన్నాడు నాయర్.

నేను నా యింటికి వెళ్ళిపోయాను. రాత్రి ఏడింటికి టెలిఫోన్ మ్రోగింది. ఇన్‌స్పెక్టర్ నాయర్ కంఠం అటువైపునుంచి వినబడింది.

'బ్రదర్! అతడు యింతకు ముందు ఏ నేరాలూ చేసినట్లు లేదు. అతడి వేలిముద్రలు మా దగ్గర లేవు.' అన్నాడు నాయర్.

"కొత్తవాడై వుండాలి," అన్నాను.

'కొత్తవాడే! సందేహం లేదు,' అన్నాడు నాయర్.

కాస్సేపు ఆలోచిస్తూ మౌనంగా వున్నాను.

'నాయర్ భాయ్, పట్నంలో అనేక చోట్ల అతడు తిరుగుతున్నాడు. అతడి కోసం పట్నం నలువైపులా మనం అన్వేషించాలి,' అన్నాను.

'ప్రస్తుతం రెండు వందలమంది పట్నంలో అతడి కోసం గాలిస్తున్నారు. రాత్రి పదితర్వాత వాళ్ళ పట్నంలో తిరుగుతున్నారు.'

'మనం యింకా ఎక్కువ మందిని పెట్టాలి. కనీసం 500 మంది రాత్రిళ్లు తిరుగుతూ వుండాలి' అన్నాను.

'అలాగే వెంటనే ఏర్పాటు చేస్తాను,' అన్నాడు నాయర్.

7

రాత్రి పది దాటింది.

డాడ్జి కారును వేగంగా పోనిస్తున్నాను. చల్లటి గాలి వీస్తోంది. ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తున్నాయి. చంద్ర కాంతి హాయిగా వుంది.

పర్సవాకంవైపు కారును పోనిచ్చాను. నా మెదడులో ఆలోచనలు సాగుతున్నాయి. అతడు ఎవరో ప్రస్తుతం మాకు తెలియదు. కాని అతనికి రమ్ సేవించే అలవాటుంది. అతడు తెగించిన మనిషి. ఏది చెయ్యడానికైనా వెను దీయడు!

పర్సవాకం వీధుల్లో అంతగా జన సంచారం లేదు. దినపత్రికల్లో ప్రచురించిన పోలీస్ హెచ్చరికను ప్రజలు చదివి వుంటారు. ప్రజలు తొందరగా యిళ్ళకు పోయి జాగ్రత్త పడుతున్నారు.

ఎండమ్ రోడ్డులో వున్న టీ షాపు ముందు కారు ఆపాను. కార్లో ఆలోచిస్తూ కూర్చున్నాను.

టీ షాపువైపు చూస్తున్నాను. నలుగురు వ్యక్తులొచ్చి టీ తాగి వెళ్ళిపోయారు.

కారును పోనిచ్చాను. ఐ.సి.ఎఫ్ ప్రాంతంలో కారును హఠాత్తుగా ఆపాను.

రోడ్డు వారగా ఎవరో పడున్నారు. కార్లోంచి దిగి అతడి వైపు నడిచాను. అతడు పాంటు, స్లాక్‌లో వున్నాడు. తలమీద దెబ్బ కట్టింది. అతడిని చూస్తుంటే నాకు నిరుపమ గుర్తుకొచ్చింది.

అతడి నోటిలో కొద్దిగా విస్కీ పోశాను. అతడు కూర్చున్నాడు. నా వైపు గాభరాగా చూశాడు.

"ఐయామ్ పరశురామ్." అన్నాను.

అతడు నా చెయ్యి పట్టుకున్నాడు.

"పరశురామ్‌గారూ, అతడు యీ రోడ్డమ్మట వెళ్ళాడు. పైజామా, జుబ్బా, చింపిరి జుత్తునుబట్టి అతడిని నేను అనుమానించాను. అతడిని ఆపాను. అతడితో నేను ఎక్కువగా మాట్లాడలేక పోయాను. తటాలున అతడు నా తలమీద కొట్టాడు. నేను కింద పడ్డాను. మీరు వచ్చాక నాకు మెలకువొచ్చింది," అన్నాడతను.

అతడొక పోలీస్ సి.ఐ.డి. అని తెల్సుకున్నాను. నాయర్ ఏర్పాటు చేసిన ఐదువందల మందిలో అతడు ఒకడు।

"అతడు ఎటు వెళ్ళిపోయాడు?" ప్రశ్నించాను.

"చెప్పలేను. ఇనపకడ్డీ నా తలమీద పడ్డాక అతడు ఎలా వెళ్ళాడో నేను చూడలేకపోయాను," అన్నాడతను.

"అతడిని నువ్వు బాగా చూశావా?"

"చూశాను సార్. చేతిలో నల్లటి బాగ్ వుంది. అందుకే అతడిని నేను అనుమానించాను. అతడిని పట్టుకోడానికి సాయిశక్తులా ప్రయత్నించాను. కాని

అతడు చాలా బలమైన వ్యక్తి." అన్నాడతను.

అతడిని కారులో కూర్చోమన్నాను. కారును వేగంగా పోనిచ్చాను. నా పక్కనే వున్నాడతను. రాయిపేట హాస్పిటల్లో అతడిని చేర్చి ఇన్స్పెక్టర్ నాయర్‌కి ఫోన్ చేశాను.

8

సావిత్రి తల్లి వైపు నవ్వుతూ చూసింది.

"నే వెళ్ళి నాన్నకు మందులు కొనితెస్తానమ్మా," అందామె.

తల్లి టైమ్ చూసింది. పది దాటింది.

"ఇంత రాత్రివేళ ఒంటరిగా వెళ్ళగలవా?" అడిగింది తల్లి.

"మరేం ఫరవాలేదమ్మా," అంది సావిత్రి.

తండ్రి నారాయణరావు జ్వరంతో పడున్నాడు. టెంపరేచర్ 102 దాటింది. వాళ్ళకు ఒక్కర్తే కూతురు. సావిత్రి బి.ఎ. చదువుతోంది. చాలా ధైర్యంగల వనిత. "ఇంత రాత్రి వేళ వెళ్ళొద్దమ్మా! ఎవరో రేపిస్టు పట్నంలో తిరుగుతున్నాడని పత్రికల్లో ప్రచారం చేస్తున్నారు' అందితల్లి.

"ఎవరో వెళ్ళి మందులుకొని తేకపోతే నాన్న బాధ పడ్తూవుంటాడు. నేను వెళ్ళతాను," అంది సావిత్రి.

"జాగ్రత్తగా వెళ్ళిరా," అంది తల్లి.

సావిత్రి యింట్లోంచి బయటకు నడిచింది. అరమైలు దూరంలో ఒక మందులషాపుంది. అది రాత్రంతా తెరిచివుంటుంది. దాని వైపు ఆమె వేగంగా అడుగు

తేస్తోంది.

రోడ్డుమీద జన సంచారం ఎక్కువగా లేదు. మొగాళ్ళు మాత్రం రోడ్డమ్మట నడుస్తున్నారు. ఆడవాళ్ళు ఎక్కడా లేరు.

ఆమె రోడ్డు వారగా వేగంగా నడుస్తోంది. ఎవరో ఎదురుగా వస్తున్నారు. ఆమె భయపడలేదు. ధైర్యంగా ముందుకు వెళ్ళింది.

అతడామె చెయ్యి పట్టుకొని నోరునొక్కాడు. ఆమె అరవలేక పోయింది. గింజుకొని దూరంగా పోడానికి ఆమె ప్రయత్నించింది. అతడి చేతుల్లోంచి ఆమె బయట పడలేక పోయింది.

అతడామెను నేలమీదకు పడగొట్టాడు. ఆమె మీద వాలాడు. ఆమె కాళ్ళతో అతడిని తన్నింది. అతడామె చెంప మీద బలంగా కొట్టాడు. ఆమె వెనక్కి పడింది.

డాక్టర్ కారును వేగంగా పోనిస్తున్నాను. హెడ్‌లైట్ల కాంతిలో రోడ్డు వారగా పడున్న వాళ్ళవైపు చూశాను. చటుక్కున కారును ఆపి కిందకి దూకాను.

వాళ్ళ వైపు కదిలాను. ఆమె అరవడానికి ప్రయత్ని స్తోంది. కాని అరవలేక పోయింది. అమాంతంగా అత డిని వెనక్కి లాగాను.

అతడు నా వైపు కోపంగా చూశాడు. ఇనపకడ్డీ పైకి లేచింది. నా తల వైపు దిగింది. చటుక్కున ప్రక్కకు జరిగాను. కడ్డీ నేలకుకొట్టుకొంది. కాల్తో అతడి పొట్టలో తన్నాను. అతడు వెనక్కి పడ్డాడు. అతడి మీదకు దూకాను. నేల మీద పడున్న అతడిపైన కూర్చున్నాను. చేతి వెనక భాగంతో అతడి చంపల్ని బాగా వాయించాను.

అతడు మూలుగుతూ నావైపు చూశాడు. 'రాస్కెల్' అరిచాను.

అతడి చంపల్ని మరో సారి కొట్టాను. అతడు కదల కుండా పడున్నాడు. లేచాను. అతడివి లేవదీసి కాల్తో మళ్ళా తన్నాను. అతడు దూరంగా పడ్డాడు.

అతడివైపు వెళ్ళాను. అతడు కదిలే స్థితిలో లేడు. అతడి చేతులకు బేడీలు వేశాను. వెనక్కి తిరిగి ఆమె దగ్గరకి పరిగెత్తాను.

ఆమె లేచి నా వైపు భయంతో చూసింది.

'ఐ యామ్ డిటెక్టివ్ పరశురామ్,' అన్నాను.

ఆమె నా చెయ్యి గట్టిగా పట్టుకుంది.

" పరశురామ్ గారూ, మీరు నన్ను రక్షించారా ! " అందామె.

'ఎక్కడికి కెళ్తున్నావు ?' అడిగాను.

ఆమె అంతా వివరంగా చెప్పింది.

అతడు గింజుకుంటున్నాడు. అతడి దగ్గరగా వెళ్ళి మళ్ళా చంపల్ని వాయించాను. కదిలే స్థితిలో లేదతను.

నా కార్లో వెనుక సీటుమీద అతడిని పడేశాను. ఆమెను ముందు కూర్చోమన్నాను. కారుని పోనిచ్చాను. మందులషాపు ముందు కారాపాను. ఆమె మందులు కొంది. టెలిఫోన్‌లో ఇన్‌స్పెక్టర్ నాయుడితో మాట్లాడాను.

"బ్రదర్, ఏమిటి?" అడిగాడు నాయర్.

"మన రేపిస్టు నాకు దొరికాడు. కమ్ ఎట్ ఒన్స్!" అన్నాను.

"ఎక్కడున్నావు నువ్వు?"

"రాజా మెడికల్ స్టోర్స్‌లో' అన్నాను.

"అక్కడే వుండు. వస్తున్నాను,' అన్నాడు నాయర్.

రిసీవర్ పెట్టేశాను. ఆమెవంక నవ్వుతూ చూశాను.

"ఈ మందులు నాన్నకు తొందరగా అంచచేయాలి,' అంది సావిత్రి.

కార్లో ఆమెను తీసుకెళ్ళి యింటిదగ్గర దింపాను. ఆమె నాకు థాంక్స్‌చెప్పి లోపలకు వెళ్ళిపోయింది. కారును వేగంగా రాజా మెడికల్స్‌కి పోనిచ్చాను.

పోలీస్ జీప్ అక్కడ ఆగివుంది. ఇన్‌స్పెక్టర్ నావైపు వచ్చారు. కార్లోంచి దిగాను.

"అతడు నా కార్లో వెనక సీటుమీద పడుకొని వున్నాడు. చెక్ హిమ్' అన్నాను నవ్వుతూ.

ఇన్‌స్పెక్టర్ నాయర్ కాళా లోపలకు వంగిచూశాడు.

'ఇతడిని జీప్‌లో పడేయండి,' అన్నాడు నాయర్ సమీపంలో వున్న కానిస్టేబుల్‌తో.

"బ్రదర్, యీ పక్కలకు నువ్వెలా వచ్చావు?"

"నాయర్ భాయ్, గాయపడి హాస్పిటల్లో వున్న జయదేవ్‌ను మనం మెచ్చుకోవాలి. అతడు యీ రేపిస్టును చూశాడు. అతడిని హాస్పిటల్లో చేర్చి యీ పరిసరాల్లో తిరగసాగాను. నేను అనుకొన్నట్లు అతడు నాకు చిక్కాడు,' అన్నాను. సావిత్రిని గురించి నాయర్‌తో చెప్పాను. ఆమెఅడ్రెస్ యిచ్చాను.

"ఈ దుష్టుడు ఆమెను బలాత్కరించబోయాడు. సరైన టైములో వెళ్ళి ఆమెను కాపాడగల్గినందుకు సంతోషిస్తున్నాను," అన్నాను హుషారుగా.

"బ్రదర్, చాలాథాంక్స్,' అన్నాడు నాయర్.

—: ఐపోయింది :—